విశాలాంధ్ర శ్రీకాకుళం
శనివారం 6, ఏప్రిల్ 2024

## పేద బాలిక వివాహానికి మనబడి సాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మండలం పరిధిలో ని కోటబొమ్మాళి ఆర్ ఎస్ కు చెందిన నిరుపేద బాలిక కొర్లపు పుష్ప వివాహం కోసం వల్లేవలస మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ 40వేలు ఆర్థిక సాయం అందించారు. తండ్రి ని కోల్పోయిన పుష్ప తల్లి సుబ్బమ్మ సంరక్షణ లో ఉంది. ఈ పేద కుటుంబం వివాహం కోసం మనబడి అసోసియేషన్ వారు దృష్టికి రావడం తో కొంత సొమ్ము సేక రించి శుక్రవారం ఆ కుటుంబానికి సంస్థ ప్రతి నిధులు అందించారు. అసోసి యేషన్ చేసిన ఈ సహాయంకు గ్రామస్థులు అభినందిస్తు, కొని యాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, మల్లేశ్వరరావు మాస్టర్, ఇప్పిలీ అప్పన్న, జగదీష్, శంకర్, సతీష్, భానుసాయి లు పాల్గొన్నారు.

## జగనన్నకు పట్టం కట్టండి : వైసీపీ జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - నరసన్నపేట : రానున్న మే నెల 13వ తేదీన జరగనున్న శాశనసభ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న ఎన్నికలని, ఈ ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి పట్టం కట్టి, రెండవ సారి ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం మీ అందరిపైనా వుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం రాత్రి మండలంలో కోమర్తి, దేవాది గ్రామాల్లో కృష్ణదాస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాటాడుతూ 14సంవత్సరాలు సీనియర్ రాజకీయ నాయకుడని చెప్పుకొని, ప్రజలకు మంచి చేయని చంద్రబాబు కావాలా, గడచిన ఐదేళ్ళలో మీ బిడ్డ జగనన్న పాలనలో ప్రతీ కుటుంబానికి మేలు జరిగితేనే ఓటు వేయండని చెపుతున్న దమ్మున్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డి కావాలో ప్రజలే తేల్చుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలు ఏనాడు నెరవేర్చకుండా, మహిళలకు మోసం చేసిన చంద్రబాబుకు అన్ని వర్గాల వారు బుద్ధి చెప్పాలని, ఎన్నికల సమయంలో వృద్ధులకు పింఛెన్ అందించకుండా నరకయాతన చేస్తున్న చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, జగనన్నను మనందరం గెలిపించుకోవాలని కృష్ణదాస్ కోరారు. ఈ కార్యక్రమంలో పోలాకి జెడ్పీటిసి సభ్యులు, డా.ధర్మాన కృష్ణచైతన్య, నియోజక వర్గ నాయకులు, ధర్మాన రామలింగంనాయుడు, ఎంపిపి, ఆరంగి మురళీ, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, నరసన్నపేట మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, కోమర్తి, దేవాది పంచాయితీ సర్పంచ్‌లు, ఉంగటి రాజు, మంతిన రాము, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, కెసి హెచ్.బి.గుప్తా, రాజాపు అప్పన్న, సురంగి నర్శింగరావు, పోలాకి నర్శింహ మూర్తి, లుకులాపు రవికుమార్, బగ్గు రమణయ్య, పాగోటి గోవిందరావు, బుద్ధల రాజశేఖర్, రౌతు శంకరరావు, బార్ల వేణుగోపాలరావు, పుట్టా ఆదిలక్ష్మీ, పొట్నూరు సాయిప్రసాద్ పాల్గొన్నారు.

## నిజాలు నిర్భయంగా మాట్లాడాలి : గుండ దంపతులు

విశాలాంధ్ర - అరసవల్లి : రానున్న ఎన్నికల్లో వ్యక్తిగత అజెండాలు లేకుండా నిజాలు నిర్భ యంగా మాట్లాడాలని, అప్పుడు మాత్రమే సమ స్యలు వాటంతట అవే పరి ష్కారమ వుతాయని మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ దంప తులు అన్నారు. నగరంలోని డివిజన్ ఇన్చార్జిలతో వారి నివాసంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని, ఇప్పుడు కార్యకర్తల అభిప్రాయం తెలుసుకోడానికి తాము సిద్ధంగా ఉన్నామని గుండ దంపతులు తెలిపారు. చంద్రబాబునాయుడు మాట్లాడిన తీరుకు తమకెంత సంతోషమనిపించిందో, ఆ విషయం చెప్పినప్పుడు కార్యకర్తలు కూడా అంతే సంతోషం వ్యక్తం చేశారని, ప్రస్తుతం బేషజాలకు తావులేకుండా చంద్రబాబుతో మాట్లాడినట్టే కార్యకర్తలు వారి అభి ప్రాయాలను స్పష్టంగా చెప్పాలని, నిర్భయంగా మాట్లాడితే సంతోషిస్తామని, ఏ నిర్ణయాన్నైనా స్వాగతిస్తామని వారు తెలిపారు. సమా వేశంలో టీడీపీ నాయకులు మాదారపు వెంకటేష్, రమణ మాదిగ, నాగావళి కృష్ణ, చిట్టి నాగభూషణం, కవ్వాడి సుశీల, తోణంగి వెంకన్న యాదవ్, గండే పల్లి కోటేశ్వరరావు, గిరీష్, విభూది సూరిబాబు, గుప్త, సురకాశి వెంకటరావు, కొమర కమల పాల్గొన్నారు.

## చిరుధాన్యాల శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశం

విశాలాంధ్ర - రణస్థలం : నాబార్డు వ్యవసాయ గ్రామీణాభివృద్ధి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం అమరావతి వారి ఆర్థిక సహకారంతో యూత్ క్లబ్ బెజ్జిపురం ఆద్వర్యంలో రణస్థలం మరియు లావేరు మండలాల్లో జె ఆర్ పురం, తాళ్ళ వలస గ్రామాల్లో 60 మంది స్వయం శక్తి సంఘాలకు చెందిన మహిళలకు 20 రోజుల చొప్పున చిరు ధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం స్థానిక దేవీశ్రీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ కుప్పిలి వర ప్రసాద్ కుమార్ హాజరై మాట్లాడుతూ శిక్షణ విజయ వంతం చేసిన మహిళలకు అవసరమైన పెట్టుబడి నిమిత్తం స్థానిక బ్యాంకులకు అనుసంధానం చేస్తూ వారు తయారు చేసిన వస్తువుల కు మార్కె టింగ్ చేసుకునేందుకు రూరల్ మార్ట్ ఏర్పాటుకు నాబార్డు ద్వారా కృషి చేస్తామని తెలియ జేశారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అలాగే యూత్ క్లబ్ అధ్యక్షులు మేడూరి ప్రసాదరావు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తమ సంస్థ ద్వారా మార్కెటింగ్ చేయుటకు గానూ సోషల్ వెల్ఫేర్ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖలుతో మాట్లాడి పిల్లలకు చిరుదాన్యాలతో తయారు చేసిన పదార్థాలు అందజేయుటకు అవసరమైన కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సూపర్ వైజర్ పోలినాయుడు, యూత్ క్లబ్ కోశాధికారి గంట్యాడ అప్పలనాయుడు, అద్వయిజరీ బోర్డు మెంబర్ మేడూరి శేషగిరిరావు సిబ్బంది నున్నా శ్రీనివాసరావు, లక్షణరావు, దుర్గారావు. అప్పన్న లు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్

### మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి

విశాలాంధ్ర - కవిటి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ్ మజ్జి కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్ వి జె విద్యాసంస్థలలో బాబు జగజ్జీవన్ రామ్117 వ జయంతి సందర్భంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎంఈఓ ధనుంజయ మజ్జి చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ డాక్టర్ జగజ్జీవన్ రామ్ కేంద్ర మంత్రిగా,మాజీ ఉప ప్రధాని గా దేశానికి అనేక సేవలందించారని అన్నారు. దళితుల కు అనేక మహోన్నత సేవలు అందించిన మహానీయుడని ఆయన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్‌విజె విద్యాసంస్థల కరస్పాండెంట్ బివివి.ప్రసాద్ రావు(కింగ్), డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఏఓలు జోషి కుమార్, భీమారావు, సిబ్బంది భాస్కర రావు, మహేష్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రం ప్రగతి పథంలో పయనించాలంటే మరలా జగన్ సీఎం కావాలి

- ప్రభుత్వ పథకాలను వాడవాడలా గొంతెత్తి నినదించాలి
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్రాన్ని అన్ని రం గాల్లో ముందుండి నడిపిస్తున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగ న్మోహన్ రెడ్డి సారథ్యంలో తిరిగి వైసీపీ ని అధికారం లోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతీ వైసీపీ కార్యకర్త పని చేయాలని ఆమదాలవలస నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ శాసనసభ అభ్యర్థి మరియు ఏపీ శాసన సభాపతి తమ్మి నేని సీతారాం పిలుపునిచ్చారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా జనరంజక పాలన సాగిస్తున్న తీరును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన కోరారు. ఆమదాలవలస మండలం కలివరం పంచాయతీ పరిధిలోని తమ్మయ్యపేట ముద్దాడ పేట పీర్ సాహెబ్ పేట కలివరం గ్రామాలలో గడపగడపకు ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటర్ కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఆయన కోరారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవ శ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలియ జేశారు ఈ ఎన్నికలు పేద వాడికి పెత్తందారీ వ్యవస్థకి మధ్య జరుగు తున్న ఎన్నికలని ఈ ఎన్నికల్లో పేదోడి పక్షాన నిలబడిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి గెలిపించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి జడ్పిటిసి బెండి గోవిందరావు పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు స్థానిక నాయకులు గురువుబెల్లి గిరి, పైడి మురళి పైడి ఏకాంబ రావు కంచరపు గిరి చింత జగన్నాథం కంచరావు రమేష్ తదితర వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వరరావుకు అడుగడుగున ఆదరణ

### మంగళహారతులతో స్వాగతం పలికిన ప్రజానీకం

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి నియోజకవర్గం జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావుకు అడుగున స్వాగతం పలికి మంగళ నీరాజనాలతో సామాన్య ప్రజలుతో పాటు పలువురు ఆహ్వానించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ అధినాయకుడు, వ్యవస్థాపకుడు జేడీ లక్ష్మీ నారాయణ ఐపిఎస్ అభ్యర్థులను ప్రకటించిన తరువాత ప్రప్రథమంగా భావనపాడు, సున్నపల్లి, పాతమేఘ వరం, గద్దలపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవినీతి లేని రాజ్యాన్ని స్థాపించడమే జేడీ లక్ష్మీనారాయణ ప్రథమ కర్తవ్యం అన్నారు. అలాగే ఎన్నికల ప్రచారంతో పాటు, ఇతర కార్యక్రమాల్లో డబ్బు పంపిణీ, మందు పంపిణీ వంటివి పూర్తిగా వ్యతిరేకమని, ఇటువంటి నిజమైన నీతికే, నిజాయితీకి ప్రజలు పట్టం కట్టాలని ఆయన అన్నారు. ఆయనతో పాటు జై భారత్ పార్టీ యువసేన యువకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకి పుస్తకాలు పంపిణీ చేసిన అల్లు అర్జున్ ఫ్యాన్స్

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆమదాల వలసలో బన్నీ ఫ్యాన్స్ చిన్నారులకి పుస్తకాలను పంపిణీ చేశారు. ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అధ్యక్షుడు పుక్కళ్ళ నవీన్ లాంచనంగా ప్రారంభించారు. అల్లు అర్జున్ అభిమానులతో కలిసి ఆయన ఆమదాలవలస గేటు వద్ద గల మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకి పుస్తకాలను పంపిణీ చేశారు. అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను నేతృత్వంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ వారోత్సవాలు నిర్వహిస్తుండగా రోజుకో సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నారు. విద్యార్థులకి అవసరమైన పుస్తకాలను బన్నీ ఫ్యాన్స్ సమకూర్చి వారికి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భాను, బన్నీ, తేజ, వెంకి, మణి, రాజు, జస్వంత్, పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చేసేది శవ రాజకీయాలు : ఎంపీ రామ్మోహనాయుడు

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి తన రాజకీయ చరిత్రలో శవ రాజకీయాలు చేస్తు న్నారని, జగన్ తండ్రి రాజశేఖరరెడ్డి మృతి చెందితే ఒక వైపు తండ్రి దహన సంస్కారణలు చేయక ముందే ముఖ్య మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు నుంచి సంతకాలు సేకరణ చేశారని, 2019 ఎన్నికల్లో తన చిన్నాన్న వివేకానంద రెడ్డి మృతిని అడ్డు పెట్టుకొని అధికా రంలోకి వచ్చారని ఎం.పి రామ్మోహ నాయుడు ఆరోపించారు. శుక్రవారం మండలం గరుడఖండి గ్రామంలో ఎం.పి రామ్మోహనాయుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా సమక్షంలో 50 కుటుంబాలు టీడీపీలో చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నదులు అనుసందానం చేసి శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వరకు రెండు పంటలు పండించేందుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని చెప్పిన మంత్రి ఐదేళ్లల్లో తట్టెడు మట్టి వేయలేదన్నారు. వైసీపీ నాయకులు మింగిన ప్రతీ పైసాను తిరిగి కక్కించి ప్రజల కోసం ఖర్చు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి దువ్వాడ కృష్ణమూర్తినాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, పి.విఠలరావు, దువ్వాడ హేంబాబు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్‌కుమార్, దువ్వాడ సంతోష్‌కుమార్, దువ్వాడ శ్రీహర్ష, మాజీ సర్పంచ్‌లు సాసుమాన రామయ్య, సాసుమాన రామారావు, సాసుమాన చంద్రమౌళి, శిష్టి మురళీకృష్ణ, బి.కృష్ణంరాజు, కవిటి రవిలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఓట్లు వేయండి

### ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేసిన అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు చూసి వైసీపీ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం వజ్రపుకొత్తూరు పంచాయతీలో ఇంటింట ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చెందేలా సంక్షేమ పథకాలు అందించారని, ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ పార్టీని, పలాస వైసీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజును, ఎం.పి అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పి.గురయ్యానాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధు, ఇరోతు హేమంత్, జోగారావు, విఘ్నేష్, బమ్మిడి మోహనరావు, పి.లక్ష్మణరావులు పాల్గొన్నారు.

## ఎచ్చెర్ల లో పోలీసు కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చర్ల, కేశవ రావు, ఎస్ ఎం పురం గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా శుక్రవారం పోలీసు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు ఎన్నికల సజావుగా నిర్వహణకు ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు ఈ కార్యక్రమంలో జే ఆర్ పురం సిఐ రామచంద్ర రావు ఎచ్చెర్ల జిసేగడం ఎస్ఐలు ఎస్ చిరంజీవి మధుసూదనరావు ప్రత్యేక పోలీసు బలగాలు పాల్గొన్నారు.

## బిఆర్ఏయూలో డయల్ యువర్ కార్యక్రమం రద్దు

విశాలాంధ్ర - ఎచ్చర్ల : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ప్రతినెల మొదటి శనివారం నిర్వహించే డైల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి సుజాత ఓ ప్రకటనలో తెలిపారు.

## జగనన్నతోనే సంపూర్ణ రాష్ట్ర అభివృద్ధి

### ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత సంపూర్ణ అభివృద్ధి చెందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మేఘవరం పంచాయతీలో సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయంలోనే పేద, బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని, అటువంటి సంక్షేమ పథకాలు నేరుగా ఇళ్ళకే అందేటట్లు చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, జడ్పిటిసి పాలవసంత రెడ్డి, సంతబొమ్మాలి మండలం పిఎసిఎస్ చైర్మన్ కిల్లి జగన్నాయుకులు (గోవిందరావు), మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు, సీనియర్ వైకాపా నాయకుడు పరపటి మెసకేతన్ రెడ్డి, మత్యకార సంఘము అద్యక్షుడు సురాడ జోగారావు, సంతబొమ్మాలి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు, లక్కీవలస సర్పంచ్ శ్రీరంగం వీరస్వామి, ఎంపీటీసీ లు, చింతాడ చిన్నారావు, చింతల రాజులు, సర్పంచు లు సురాడ వెంకటేష్, నక్కిట్ల అప్పన్న నరేష్, బునకల లక్ష్మీ కాంతం లక్ష్మయ్య, మార్పు అశోక్ నాగభూషణరావు, వైకాపా నాయకులు గంట ఈశ్వరరావు, గంట కుమార్, సిరిగిడి రాముతో పాటు పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సోంపేటలో అశోక్ ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - సోంపేట : టీడీపీ నేతలతో కలిసి ఎమ్మెల్యే బెందాళం అశోక్ శుక్రవారం సాయంత్రం సోంపేట 1వ వార్డులో ప్రచా రం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే అమలు చేయనున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పెన్షన్ 4వేలుకు పెంపు, తదితర పథకాలు గూర్చి వివరించారు. కార్యక్రమంలో చిత్రాడ శేఖర్, బీన ఆనంద్, పొందూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సైన్స్ బోర్డులు వితరణ

విశాలాంధ్ర - మందస : మండలంలో సొండిపూడి జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు బి.సుందర సాల్మన్ సైన్సు బోర్డులతో పాటు పేర్లు బోర్డులు శుక్రవారం పాఠశాలకు వితరణగా అందజేశారు. ఈ వితరణ పట్ల పాఠశాల సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పని చేయండి

విశాలాంధ్ర - గార : త్వరలో జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా శాంతి యుతంగా, హింసా రహితంగా నిర్వ హించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. శుక్రవారం ఆయన గార మండలంలో పర్యటించారు. తహసీల్దార్ కార్యాలయాల్లో ఎన్నికల ఏర్పాట్లపై ఆరా తీశారు, అనంతరం ఎఫ్ఎస్టి బృందాల పనితీరును పరిశీలించి అనంతరం సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం దిశానిర్దేశాల్లో ఎటువంటి తేడా వచ్చినా అందుకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పటిష్టంగా పనిచేసే విధంగా ముందుగానే తగు ఏర్పాట్లు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఓటరు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించేలా పోలింగ్ కేంద్రాలుండాలని హితావు పలికారు. పర్యటనలో గార మండలాల తహసిల్దార్ శ్రీను, ఆర్ఐ అనిల్ కుమార్, సిఐ యల్ ఎస్ నాయుడు, ఎస్ఐ కృష్ణప్రసాద్, కార్యాలయ సిబ్బంది కలెక్టర్ పర్యటనకు హాజరయ్యారు.

## అన్నను తమ్ముడు నెట్టివేయడంతో తల పగిలి మృతి

### టీ షర్టు కోసం అన్నదమ్ముల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : సంతబొమ్మాళి మండలం కాకరాపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల మధ్య టీ షర్టు కోసం గురువారము రాత్రి వాగ్వివాదం జరగడంతో అన్నను తమ్ముడు నెట్టు వేయడంతో తలపై తన అన్న మృతి చెందారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం కాకరపల్లి గ్రామానికి చెందిన తాలాబత్తుల సురేష్ (25), తన అన్న తాళబత్తుల నరేష్ టీ షర్ట్ ను ధరించాడు. దీంతో నా షర్టు టీ షర్టు ఎందుకు ధరించారని అన్న రమేష్ (31) అగడంతో ఇద్దరి మధ్య వాదోపవాదాలు చోటు చేసుకోవడంతో, తాళాబత్తుల సురేష్ అన్న ను నెట్టివేశాడు. దీంతో రాయి మీద తల తగడంతో తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే శ్రీకాకుళం ప్రభుత్వ ఆసపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా మృతి చెందినట్లు, సంతబొమ్మాలి ఎస్సై సిద్దార్థ తెలిపారు. శుక్రవారము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విజయమ్మ ప్రచారానికి విశేష స్పందన

విశాలాంధ్ర - సోంపేట : ఇచ్ఛాపురం వైసీపీ అభ్యర్థిని పిరియా విజయ శుక్రవారం బారువలో చేపట్టిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ తడక యశోద, సర్పంచ్ యర్ర రజనీ కుమారి, తడక జోగారావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన ప్రచారం బారువ వీధుల్లో ఉత్సాహంగా సాగింది. గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క మన రాష్ట్రంలోనే ఉందని అన్నారు. ప్రజాసంక్షేమానికి, అభివృద్ధికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి..కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : రాష్ట్ర ప్రయోజనాల కోసం బిజెపీ, టీడీపీ, జనసేన పార్టీలు కూటమి కట్టాయని కూటమి అభ్యర్థులైన తమకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కలిశెట్టి అప్పలనాయుడు, నడుకుదుటి ఈశ్వరరావులు ప్రజా ప్రతినిధులను కోరారు. ముందుగా తమ్మినాయుడుపేటలోని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎచ్చెర్ల మండలం తమ్మినాయుడుపేటలో శుక్రవారం వారు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వావిలాపల్లి రామకృష్ణ నివాసంలో ఆ గ్రామ నాయకులు, ప్రజలతో ఆత్మీయ కలయికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలిశెట్టి అప్పలనాయుడు మాట్లా డుతూ రాష్ట్ర ప్రజలంతా ఎన్‌డీఏ కూటమిని కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గెలుపు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరమన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఎంపీ అభ్యర్థి గుర్తు సైకిల్, ఎమ్మెల్యే కమలం పువ్వు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీ మాదిరిగానే ఎమ్మెల్యేకు కూడా 40 నుంచి 50 వేలు మెజార్టీ రావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం బిజెపీ ఓటు బ్యాంకు కూడా బాగా పెరిగిందని, పురంధేశ్వరి బిజెపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకున్న తరువాత బిజెపీ పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం తాను బిజెపీ నాయకుడిగా ఉన్నా రాజకీయ ఓనమాలు నేర్చుకున్నది మాత్రం తెలుగుదేశం పార్టీలోనేనని చెప్పారు. టీడీపీలో ఉన్న తనను హీరోలా చూసేవారని, ఆ క్యాడర్‌ను వదలి వెళ్లినప్పుడు చాలా బాధపడ్డానని అన్నారు. తమకు కళావెంకటరావు ఆశీస్సులు మెండుగా ఉన్నాయని స్పష్టం చేశారు. కలిశెట్టికి, తనకు మధ్య ఎలాంటి బేదాబి.ప్రాయాలు లేవని వివరించారు. ప్రతీ ఒక్కరూ రానున్న 30 రోజులు పాటు సైనికుల్లా పని చేసి కూటమి అభ్యర్థుల గెలుపునకు పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బీజెపీ జిల్లా నాయకులు పాతిన గడ్డెయ్య, మాజీ ఎంపీటీసీ యతిరాజులు త్రినాధ, ఉపసర్పంచ్ పైడి భాస్కరరావు, సింగుపురపు వెంకట రమణ, రాకోటి లక్ష్మణరావు, పైడి చిన్నారావు, పంచాది మధు, సనపల హరి, సంజీవ్, పైడి గోవిందరావు, దామోదరరావు, కింతలి బాలకష్ణ, బొన్న సూరి, రావాడ గణపతి, రాకోటి కృష్ణ, బైరి పాపారావు పాల్గొన్నారు.

## సేవాగుణం అందరిలో ఉండాలి : పొన్నాడ రవికుమార్

### లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ శుక్రవారం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నగరంలోని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్ మాట్లా డుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా నేడు పేదలకు దుప్పట్లు పంపిణీ చెయ్యడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సేవా భావంతో పేదలకు, తమవంతు సహాయ సహకారాలు అందిస్తేనే సమాజం మెరుగు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెంటార్ నటుకులు మోహన్, జోన్ చైర్ పర్సన్ డాక్టర్ బాదాన దేవ భూషణ్ రావు, సెక్రటరీ టెక్కం రాంగోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, సభ్యులు జర్నలిస్ట్ కామేష్, సీనియర్ సభ్యులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, అందవరపు ప్రసాద్, బరాటం లక్ష్మణ రావు, ఊన్న కిరణ్, లావేటి లక్ష్మణరావు, జోగి భారతి, తేజ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం చేపట్టిన బగ్గు అర్చన

విశాలాంధ్ర - పోలాకి : సూపర్ సిక్స్ పథకాలతో ప్రవేశ పెడుతూ అధికారం చేపడుతున్న తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని నరసన్నపేట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన కోరారు. శుక్రవారం ప్రియగ్రహారం పంచాయతీలో కాకినాడ పేట యవ్వ రిపేట సంగమయ్యపేట తెల్లవానిపేట గ్రామాలలో సాయంత్రం ప్రచారం చేశారు. నిజాయితీగల పేదల పార్టీ తెలుగుదేశం పార్టీకి ప్రజలంతా మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు, మాజీ జిల్లా ప్రదేశిక సభ్యులు రోనంకి కృష్ణం నాయుడు, మాజీ వ్యవసాయా మార్కెట్ కమిటీ అధ్య క్షులు బైరి భాస్కరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ రావు, రామారావు, సర్పంచ్ లావేటి కృష్ణారావు, మద్దు అప్పలరాజు, బెవర సింహాద్రి, జెనసేన నాయుకులు పలువురు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి...ధర్మాన కృష్ణదాస్‌ను గెలిపించండి

### మళ్లీ సంక్షేమ రాజ్యం కావాలంటే జగనన్నను ముఖ్యమంత్రిని చేయండి

విశాలాంధ్ర - జలుమూరు : జగనన్న సంక్షేమ పాలన మళ్లీ రావాలంటే... ప్రతి ఒక్కరు ఫ్యాన్ ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని... నరసన్నపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా... ధర్మాన్ని కృష్ణదాస్ అభ్యర్థిత్వానికి మద్దతు పలికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, రాష్ట్ర సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ లు పిలుపునిచ్చారు. శుక్రవారం జలుమూరు మండలం బొడ్డపాడు, కొమనాపల్లి పంచాయతీలో ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... లిప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించాలనిలి వీరు పిలుపునిచ్చారు . నరసన్నపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణంరాజు కు అందరూ మద్దతు పలకలని.... లిఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మళ్ళీ గెలిపించాలని వీరు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో యువ నాయకులకు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎ సిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు, పాగోటి రాజప్పల నాయుడు, యువ నాయకులు బగ్గు గౌతమ్, మండల యువజన విభాగం అధ్యక్షుడు జుత్తు నేతాజీ,మండలం పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, జిల్లా మహిళా కార్యదర్శి గురివిళ్ళి రమణి, దాము మన్మధరావు, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, స్థానిక సర్పంచ్ ,అంపోలు తిరుపతిరావు, మాజీ సర్పంచ్ ఎంపీటీసీ మెండు క్రిష్ణ, తండ్యాల సుధ, సర్పంచులు ఎంపీటీసీలు కోన దాము, దాము మన్మధరావు, వెలమల అసిరినాయుడు, కళ్యాణం శ్రీనివాస్, దుంగ ప్రసాద్, ముకళ్ళ సత్యం, తర్ర మన్మధ, యూత్ నాయకులు కరణం తిరుపతి రావు, అర్జున్, బోర రామకృష్ణ, రావాడ హిమంత్ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని చిన్న మెలియాపుట్టుగ, పెద్ద మెలియాపుట్టుగ, డొంక పుట్టుగ గ్రామలలో శుక్రవారం బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ అనే కార్యక్రమం పై తెలుగుదేశం పార్టీ విస్తృత ప్రచారం చేపట్టింది. ఈ సందర్భంగా ఇచ్చాపురం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ సతీమణి నీలోత్పల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. ప్రచార కరపత్రాలు ప్రజలకు పంచుతూ సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును ఓటర్లకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని ఓటర్లను అభ్యర్థించారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లను తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా అశోకు ను పార్లమెంట్ సభ్యులుగా రామ్మోహన్ నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇచ్చి సేవ చేసే భాగ్యం కల్పించండి : ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం/ పాతపట్నం : పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో మామిడి గోవిందరావు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. వేలాదిగా హాజరైన తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం వలస నాయకులతో నియోజకవర్గం అభివృద్ధిలో కుంటిపడిందని, యువత ఉపాధి లేక వలసలు పోతుంటే వలస నాయకులు మాత్రం ఉపాధి కోసం వస్తున్నారని, యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఒక్క అవకాశం ఇచ్చి సేవ చేసుకునే భాగ్యం కల్పించండని పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి మిత్ర కూటమి ఉమ్మడి అభ్యర్థి మామిడి గోవిందరావు శుక్రవారం ప్రజలను అభ్యర్థించారు. వేలాది మంది మిత్రపక్ష నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాతపట్నం కేంద్రంలో ప్రచారం నిర్వహించిన మామిడి గోవిందరావు ప్రజలకు సూపర్ 6 పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని తెలిపారు. అదేవిధంగా పాతపట్నం నియోజకవర్గం వలస నాయకుల పాలనలో అభివృద్ధి కుంటిపడిందని, ఉపాధి లేక నిరుద్యోగంతో యువత వలస కార్మికులుగా దేశ నలుమూలలు వలసలు పోతుంటే వలస రాజకీయ నాయకులు మాత్రం రాజకీయ ఉపాధి కోసం పాతపట్నం వస్తున్నారని ఎద్దేవా చేశారు. తనకు అవకాశం కల్పించి శాసనసభ్యునిగా గెలిపిస్తే స్థానికంగానే యువతకు ఉపాధి మార్గాలను కల్పిస్తానని భరోషానిచ్చారు. కార్యక్రమంలో పాతపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల బాబ్జి, సీనియర్ నాయకులు సలాన మోహన్ రావు, చింతాడ శ్రీనివాసరావు, మాతల గాంధీ, అగతమూడి మాధవరావు, వెలమల గోవిందరావు, కొవిలాపు కృష్ణమాచార్య, జనసేన నాయకులు మిత్తన ప్రసాద్, సిరిపురం సందీప్ కుమార్, తలగాన నవీన్, అలాగే బీజేపీ నాయకులు అమర చిరంజీవి పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలు ఛేదించాలి : డా.గొలివి మోహన్

విశాలాంధ్ర - నరసన్నపేట : విద్యార్థులు చదువులో ప్రతిభ కనబర్చేందుకు తాము ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను ఛేదించాలని గొలివి ఆసుపత్రుల ఛైర్మన్, డా.గొలివి మోహన్ అన్నారు. శుక్రవారం స్థానిక మారుతీనగర్-2వ వీధిలో వున్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతికి చెందిన విద్యార్థులు 26వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డా.మోహన్ చదువులో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర రామకృష్ణ, పాగోటి లక్ష్మీ, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పేదవాడు గెలవాలంటే జగన్‌కు ఓటు వేయాలి

### ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు సత్యరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు మురళి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్మో హన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరినందుకు జనమంతా జగనన్న వెంటే ఉన్నారని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు బాడాన మురళిలు అన్నారు. శుక్రవారం మండలం కొత్తపేట పంచాయతీ ఇందిరమ్మకాలని, తారకరామకాలనీలలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఓటరు ప్యాను గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజా రామక్రిష్ణ, మండల కో-అప్సన్‌మెంబర్ షేక్ రాజు, స్థానిక సర్పంచ్ రామపాత్రని సావిత్రి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, స్థానిక సర్పంచ్‌లు సంపతిరావు వెంకటరమణ, గురువెళ్ళి కేశవరావు, ఎంపీటీసీలు బగాది దివాకర్, పూజారి సత్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు కవిటి రామరాజు, మెట్ట సింహాచలం, పూజారి లక్ష్మణరావు, బమ్మిడి గణపతి, పేడాడ వెంకటరావు, సుంకరి జనార్థనరావు, కాళ్ళ సంజీవరావు, బొడ్డు చెంచులు, సింగుపురం వినోద్, సంపతిరావు వెంకటరమణ, నేతింటి సింహాచలం, గొద్దు చిరంజీవి, హనుమంతు గోవింద్, హనుమంతు దాలయ్య, బమ్మిడి శ్రీరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికత వెలికి తీసేలా ఫెస్ట్‌కు ఏర్పాట్లు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : విద్యార్థుల్లో సాంకేతికతను వెలికి తీసేలా ఈనెల 12వ తేదీ నుంచి మూడు రోజుల పాటు టెక్ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు ఆర్జియూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ అన్నారు ఇక్కడి క్యాంపస్లో శుక్రవారం ఈ మేరకు బ్రోచర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక స్ఫూర్తిని నింపేలా ఫెస్ట్ ఘనంగా నిర్వహిస్తామన్నారు వర్క్ షాప్‌తో పాటు విద్యార్థుల రూపొం దించిన ప్రాజెక్టు ఎగ్జిబిషన్ నిర్వహిస్తామన్నారు పవర్ పాయింట్ పోస్టర్ ప్రజెంటేషన్ కూడా ఉంటుందన్నారు ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు క్యాంపస్ ఇతర విద్యార్థులకు కూడా అవకాశం కల్పిస్తామన్నారు అధిక సంఖ్యలో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు అలాగే విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా జరుగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ టెక్ ఫెస్ట్ కన్వీనర్ సిహెచ్ వాసు తదితరులు పాల్గొన్నారు

## ఎల్వీఆర్‌లో ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ఎల్.వి.ఆర్ డిగ్రీ కళా శాలలో శుక్రవారం ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా 4వ సెమెస్టర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, యూనివర్శిటీ టాపర్, బి.రోజ(10/10), జి.గాయిత్రి, డి.సురేష్, డి.జయలక్ష్మి, ఆర్.సాత్వికలకు కళాశాల యాజమాన్యం నగదు ప్రోత్సాహం ఇచ్చి, సత్కరించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే అహర్నిశలు కృషి చేసినట్లయితే, భవిష్యత్తులో ఉన్నత పదవుల్లో రాణిస్తారని తెలిపారు. అనంతరం డిగ్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులు నిర్వహించే నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, మేనేజ్‌మెంట్ మెంబర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించండి- గరిష్ట వేతనం పొందండి

### డ్వామా పిడి జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : సమయపాలన పాటించడం ద్వారా కూలీలు గరిష్ట వేతనాన్ని పొందాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పదక సంచాలకులు జీవి చిట్టిరాజు కోరారు. శుక్రవారం మండలంలోని కొటబొమ్మాళి, కొత్తపేట, కురుగు పంచాయితీ పరిధిలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన వేతనదారులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఒక వరప్రదాయిని వంటదని అభివర్ణించారు. ఇక్కడ కూలీలే యజమానులు, రాజు, మంత్రి అని వారి అబీష్టం మేరకే పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రోజు రెండు పూటలా కనీసం ఆరు గంటల పాటు పని చేయాలని అన్నారు. గరిష్ట వేతనం పొందేందుకు అవసరమైన సాంకేతిక సలహాలను సిబ్బందిని అడిగి తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా వేతనదారులు వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉదయం ఆరు గంటలనుంచి 10.30వరకు, సాయింత్రం 3 గంటలనుంచి 6 గంటలవరకు పనులు చేయాలని, ప్రభుత్వం కల్పించిన 100 రోజుల పనిదినాలను జాబ్ కార్డుదారులు సద్వినియోగం చేసుకొని 100 రోజులపాటు పనులకు రావాలన్నారు. ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిన తర్వాత జిల్లాలో వలసలు గణణీయంగా తగ్గాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిడీ వెంట ఏపిఓ జి. హరిప్రసాద్, ఈసీ టి. రాంబాబు, పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - పలాస : పలాస మంత్రి కార్యాలయంలో శుక్రవారం వజ్రపుకొత్తూరు మండలం పల్లివూరు పంచాయతీ హుకుంపేట గ్రామంలో ఉన్న అరుణోదయ సేవా సంఘం సభ్యులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. వీరికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వంక రాజకుమార్, కొమర గురుప్రసాద్, వంక నూకరాజు, వంక రామారావు, వంక యర్రన్న, కొమర నారాయణ, కొమర అప్పారావు, వంక సతీష్, అర్జాల కోదండ, అర్జాల రాజారావు, వంక చిన్నారావు, బడే చిన్నారావు, సూరాడ యర్రన్న, కొమర గురువులు, వంక రాజులు, వంక సింహాచలం, మైలపిల్లి రాముడు, వంక మహేష్‌లు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్, వైస్ ఎంపిపి రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశ్వరరావు, గురుప్రసాద్, ఉపేంద్ర, ఉమామహేశ్వరరావు, హేమంత్‌లు పాల్గొన్నారు.

## బందిపోటు దొంగల్లా రాష్ట్రాన్ని లూటీ చేసారు

### మోసపూరిత హామీలతో వైసీపీ అధికారంలోకి తప్పు చేసిన వారిని గద్దె దింపండి

### ఎంపీ రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : బందిపోటు దొంగలు కంటే దారుణంగా వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని లూటీ చేసారని శ్రీకాకుళం ఎంపీ కె. రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. శుక్రవారం పల్లిసారథిలో టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర భవిష్యత్తు ను నాశనం చేసింది అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి దోచుకోవడం, దాచుకోవడానికి ఇచ్చిన ప్రాధాన్యం రాష్ట్ర అభివృద్ధి పై చూపలేదు అన్నారు. టీడీపీ, జనసేన, బిజెపి త్రిమూర్తులు గా కూటమిగా వచ్చి రాష్ట్రం, ప్రజల బాగు కోసం వైసీపీ ని గద్దె దించుతాము అన్నారు. తప్పు చేసిన వారి తాట తీయడానికే ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు వస్తాయన్నారు. తప్పు మీద తప్పులు చేసిన వైసీపీ ఇంటికి సాగ నంపుతాం ఖబడ్దార్ అని హెచ్చరించారు. మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడగడానికి మళ్లీ మీ ముందుకు వస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రం లో కల్తీ మద్యం ఏరులై పారిస్తున్నారు అన్నారు. భూమ్, ధూమ్ మద్యం జె బ్రాండ్ లు తాగి రాష్ట్రం లో 40 వేలు మంది మరణించారని విమర్శించారు. పలాస టీడీపీ అభ్యర్థి గౌతు శిరీష మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రతిపక్షాలు, స్వపక్షంలోని వ్యతిరేకులపై కక్ష కట్టే నీచ సంస్కృతి మంత్రి అప్పలరాజు పెంచి పోషిస్తున్నారు అన్నారు. నియోజకవర్గంలో కొండలు అన్నిటిని బోడు గుండు కొట్టిస్తుంటే ఎలుగు బంట్ల ఆవాసాలు పోయి గ్రామాల్లోకి చొరబడి ప్రాణాలు తీస్తున్నాయి అన్నారు. ఇక్కడ ఎంపీపీ ఉదయ్ కుమార్ ని చూస్తే ఊసరవెల్లి సిగ్గు పడుతుంది అని ఎద్దేవా చేసారు. టీడీపీ లో పదవులు అనుభవించి పదవీకాంక్షతో వైసీపీ లోకి వెళ్లారని ఆరోపించారు. ఎంపీపీ గా పదవి వచ్చింది కానీ అభివృద్ధి ఎక్కడా కనిపించదు అన్నారు. ఐదేళ్ల వైసీపీ పదవీ కాలంలో వంశధార శివారుకు సాగునీరు అందించలేదు అన్నారు. వైసీపీ దొంగచాటుగా కండువాలు వేయడం కాదు దమ్ముంటే టీడీపీ వలే బహిరంగంగా కండువాలు వేయగలరా అని సవాల్ విసిరారు. గ్రామ సమస్యలను తిరుపతిరావు, విశ్వనాధం వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి సమన్వయ కర్తలు డాక్టర్ వి. దుర్గారావు, కొర్రాయి బాలకృష్ణ, టీడీపీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దువ్వాడ హేమబాబు చౌదరి, మాజీ ఎంపీపీ జి. వసంతస్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లు పుచ్చ ఈశ్వరరావు, కణితి సురేష్, పోతనపల్లి సాంబమూర్తి, మాజీ ఎంపీటీసి బత్తిన మోహనరావు, ఎ.ఉమా మహేశ్వరరావు, ఎంపీటీసి కొండప్ప సురేఖ, పోతనపల్లి షణ్ముఖరావులు పాల్గొన్నారు.

## బస్సుయాత్ర ద్వారా కళింగ కోమటిలందరని ఏకం చేద్దాం

### ఉత్తరాంధ్ర కళింగ కోమటి సమావేశంలో బోయిన గోవిందరాజులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఉత్తరాంధ్ర జిల్లాలలో కళింగ కోమటలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో బస్ యాత్ర నిర్వహించి కళింగ కోమటిలందరిని ఏకం చేసి మన కూలానికి మంచి చేసిన తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేవిధంగా చర్యలు చేపడదామని టిడిపి రాష్ట్ర బీసీ సాధికారిక కన్వీనర్ బోయిన గోవిందరాజులు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర టీడీపీ కళింగ కోమటి సంఘ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పార్టీలు కళింగ కోమటిలను బీసీలో చేర్చుతామని ఎన్నికలు ముందు మాట ఇచ్చి తరువాత మర్చిపోయరని, కానీ తెలుగుదేశం పార్టీ, కింజరాపు అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడులు మాట ఇచ్చి ఇచ్చిన నెలలో కళింగ కోమటిలను బీసీలో చేర్చారని, ఇటీవల శ్రీకాకుళం పర్యటనకు వచ్చి టీడీపీ అధినేత నారా చంద్రబాబు కళింగ కోమటిలను తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఓబీసీలో చేర్చుతానని మాట ఇచ్చారని కానకు మన కులస్తులంతా వస్తున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి అన్ని నియోజకవర్గాలలో ఆ పార్టీ అభ్యార్దులను గెలిపించుకోవాలని ఆయన సూచించారు. కళింగ కోమటి పెద్దలంతా బస్సు యాత్ర ద్వారా కోమటిలు ఎక్కువగా నివాసముంటున్న ప్రాంతాలలో బస్సుయాత్ర నిర్వహించి అక్కడ మన కులస్థులకు భరోసా ఇచ్చి వారికి అన్ని విధాల అండగా ఉంటా మని హామీ ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. అయితే కళింగ కోమటిలు ఈ సమయంలో బయటకు రావాలని, రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి రాజకీయాలలో కూడా పాల్గొనాలని ఆయన యువతకు సూచించారు. ఈ సమావేశంలో పలువురు కుల నాయకులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళింగ కోమటి సంఘ నాయకులు కోరాడ హరి గోపాల్, టివి. రమణ , జామి వెంకటరావు, లాడి శ్రీ క్రిష్ణ, కోరాడ రాంప్రసాద్, మళ్ల సంతోష్, పెద్దబాబు, కోరాడ శ్రీనివాస్, పెద్ద గోవింద్, చిన్నగోవింద్, రాంకుమార్, టి.క్రిష్ణస్వామి, తంగుడు సునీల్, బోయిన విశ్వేశ్వరరావు, బోయిన సత్యశ్రీనివాస్, రుత్విక్, ఉత్తరాంధ్ర నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శమూర్తి బాబూ జగ్జీవన్ రామ్

### డిఆర్‌ఓ ఎం గణపతి రావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శమూర్తి బాబూ జగ్జీవన్ రామ్ అని డిఆర్‌ఓ ఎం గణపతి రావు అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలననుసరించి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. సామాజిక స్పృహ తోనే సామాన్యుడు అసమాన్యుడుగా ఉద్భవిస్తాడు అన్నారు. అనుకున్నది సాధించుకొనే వ్యక్తి మన బాబు జగ్జీవన్ రామ్ అన్నారు, రాజకీయంలో అతని జీవితం స్ఫూర్తి దాయకం అన్నారు. ఓటమినీ, సమస్యలను, కష్టాలను ఆదిగమించేలా మన పిల్లలకు సిద్ధం చేయాలన్నారు. వారి జీవిత చరిత్ర భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. సంస్కరణల కోసం పదవులు త్యాగం చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను యువతకు తెలియ చేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. యావత్ భారత ప్రజానీకం గుండెల్లో సజీవంగా ఉన్న ధీరోదాత్తముడు, దార్శనీకుడు విద్యావేత్తగా వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసిన భారత తొలి దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కీర్తించారు. కులరహిత సమాజం కోసం జీవింతాంతం పోరాడారని, అణగారిన వర్గాల అభ్యున్నతికి అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ ఆయుధంగా మలుచుకున్న ప్రజానాయకుడనీ పేర్కొన్నారు.

కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ, ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖధికారి కె వెంకటేశ్వర రావు, ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి గడ్డెమ్మ, జిల్లా చీఫ్ కోచ్ శ్రీధర్, జిల్లా పర్యటక అధికారి నారాయణరావు, సెటశ్రీ సిఈఓ ప్రసాదరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె చెన్నకేశవ రావు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా వర్తకులను కించపర్చే చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర - పొందూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కిరాణా వర్తకులను కించపరిచేలా రావులపాలెం సభలో మాజీ ముఖ్యమంత్రి, 40 ఏళ్ల చరిత్ర గల నేత ఆలోచన లేకుండా కిరాణా షాపుల్లో గంజాయి దొరుకుతుందని ఆరోపణ చేయటం సామంజసం కాదని తక్షణమే క్షమాపణ చెప్పాలని మండల వై ఎస్ ఆర్ సి అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, రాష్ట్ర వైయస్సార్‌సీపి వాణిజ్య విభాగ్ ప్రధాన కార్యదర్శి బండారు జై ప్రతాప్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వ్యాపారుల మనోభావాలు దెబ్బతినేలా ఆయన ప్రవర్తన కనబడుతుందని 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు హుందాతన మైన రాజకీయాలు చెయ్యాలని అన్నారు. కరోనా కష్టకాలంలో ఎందరో కిరాణా వర్తకులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిత్యవసరాలను ప్రజలకు అందించడంలో కీలకపాత్రను పోషించారని, వేలాది కిరాణా వర్తకులు కరోనా మహమ్మారికి బలయ్యారని, వారి కుటుంబాలు ఎంతో రోదనతో ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు ఏ రోజు కూడా కిరాణా వర్తకులు మద్దతు తెలుపలేదని, కార్పొరేట్ సంస్థలను పెంచు పోషిస్తున్న మీకు గాని, మీ నాయకులు గాని కిరాణా వర్తకుల కష్టాలు తెలియవని, మీకు గాని మీ నాయకులు గాని ఏనాడైనా ఏ వర్తకుడికైనా మేలు చేశారా? కిరాణా వ్యాపారం చేసే వారిని కించపరిచేలా రావులపాలెం సభలో మాట్లాడటం దారుణమని అన్నారు. 58 నెలల జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏనాడైనా వర్తకులను, వాణిజ్య సంస్థలను ఇబ్బంది పెట్టిన పాపాన పోలేదని, సజావుగా వ్యాపారం చేసుకునేలా కిరాణా మరియు చిరు వ్యాపారులకు సైతం ప్రోత్సాహక రుణాలను అందించిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిదని పేర్కొన్నారు. అలాగే ఎం.ఎస్.ఎం.ఈ ల ద్వారా వ్యాపారులకు రాయతీలను అందించిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. మీరు (చంద్రబాబు) తన 14 ఏళ్ల పాలనలో ఏనాడైనా వ్యాపారస్తులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో మీ పాత్ర ఏ మేరకు ఉందో ఆలోచన చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రజలు, వైశ్యులు, కిరాణా వ్యాపారులు, వర్తక, వ్యాపార సంఘాలు ఆలోచన చేసి రాష్ట్రవ్యాప్తంగా బాబు వ్యాఖ్యల పై ఎన్నికల నియమావళిని అనుసరించి నిరసన కార్యక్రమాలు అనుసరించాలని పిలుపునిచ్చారు. తక్షణమే చంద్రబాబు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు, వారి నాయకులు కిరాణా వర్తకుల కష్టాలను తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి భోగి నూకరాజు, సహాయ కార్యదర్శి గుడ్ల సాయి రాజు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు అనకాపల్లి చిన్నబాబు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలోనే పేద ప్రజలకు న్యాయం

### మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు భీమారావు, అప్పన్న

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : చంద్రబాబు నాయుడు పాలనలోనే పేదప్రజలకు న్యాయం జరిగిందని, రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాయని సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. శుక్రవారం సంతబొమ్మాళి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని, ప్రజలందరూ టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడుకు, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి కింజారాపు మ్మోహన్ నాయుడు కు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, సూరాడ ధనరాజు, చింతాడ భీమారావు, ప్రగడ గోపాల్, చల్ల జగ్గారావు, అల్లు రమేష్, బొడ్డేపల్లి సత్యనారాయణ, లమత చక్రవర్తి తో పాటు పలువు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 నుంచి ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్ల లోని యూనియన్ బ్యాంక్ స్వయం ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుంచి పౌలు అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ కల్లూరు శ్రీనివాసరావు తెలిపారు హౌసింగ్ వైరింగ్ కంప్యూటర్ అకౌంటెన్సీలో నెల రోజులు పాటు శిక్షణ ఇస్తామన్నారు 19 నుంచి 45 ఏళ్లలోపు గ్రామీణ ప్రాంత యువకులు శిక్షణలో చేరేందుకు అర్హులని ఉచిత భోజన వసతి కల్పిస్తామన్నారు ఆసక్తిగలవారు 9553410809, 799334047కు సంప్రదించాలన్నారు.

## ఈవిఎంల పనితీరుపై క్లస్టర్ అధికారులకు శిక్షణ

**విశాలాంధ్ర - నరసన్నపేట :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల క్లస్టర్ అధికారులకు ఈవిఎంల పని తీరుపై నియోజకవర్గ ఎన్నికల అధికారి, జె.వి.ఎస్.ఎస్.రామ్మోహన్ రావు శిక్షణ ఇచ్చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎంల్లో ఎలా బ్యాటరీ పెట్టాలి, ఈవిఎంలో బ్యాలెట్ పేపర్ పెట్టే విధానాన్ని తెలియచేశారు. ఎన్నికలు జరగుతున్నప్పుడు ఈవిఎంలు మొరాయింటినట్లయితే తీసుకో వాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, కనకారావు, ఎన్నికల డి.టి, శరత్, క్లస్టర్ అధికారులు పాల్గొన్నారు.



# ఓటమి భయం వెంటాడితే - శవ రాజకీయమేమిటి?

## వైసీపీ తీరుపై మండిపడ్డ "కూన"

**విశాలాంధ్ర - పొందూరు :** రాష్ట్ర ప్రజలకు పింఛన్లు కోర్టు సచివాలయం ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని సూచించినా కేవలం రాజకీయ లబ్ది కోసం పింఛన్లు పంపిణీ ఆలస్యం చేసి వృద్ధుల చావుకు కారణమైన జగన్ రెడ్డి ఓటమి భయం వెంటాడితే వృద్ధుల చావులుతో శవ రాజకీయం చేయడం న్యాయమా అంటూ ఆమదాలవలస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కూన రవికుమార్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మండలం కనిమెట్ట గ్రామంలో శుక్రవారం శంఖారావం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని పై విధంగా అన్నారు. ముఖ్యమంత్రి కి ఓటమి భయంతోనే ఫించనుల పంపిణీ పై అనవసర రద్ధాంతాలు చేస్తుందని ఆరోపించారు. వైసిపి అధికార దాహం, కుట్ర, కుతంత్ర రాజకీయాలకు ఐఏఎస్, ఐపీఎస్ లు బలవుతున్నారన్నారు. ముందుగా కనిమెట్ట గ్రామ పురవీధుల్లో విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రవికుమార్ కునుదుట తిలకం దిద్ది, హారతులతో స్వాగతం పలికారు. వీధుల్లో గల దాబాల నుండి పుష్పాలు విసిరి అభిమానాన్ని చూర గుణీలా జై రవన్న జై జై రవన్న అంటూ నినాదాలు చేశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రవి ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు, స్థానిక సర్పంచ్ అన్నెపు శ్రీనివాసరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులుకూన సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు బారాన శేషగిరి నాయుడు, జిల్లా తెలుగు యువత కార్యదర్శిబలగ శంకర భాస్కరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ అన్నెపు రాము, మండల పార్టీప్రధాన కార్యదర్శి వందాన మురళి, పి రాములతో పాటు టిడిపి అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకాశవాణిలో కొండలరావు ప్రసంగాలు

**విశాలాంధ్ర - పొందూరు :** ఈ నెల 6,13,20,27 తేదీల్లో ఉదయం 6.20 గంటలకు ఆకాశవాణి(ప్రసార భారతి) విశాఖపట్నం కేంద్రం నుంచి చింతన కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపై నామ విజ్ఞాన వేత్త వాంద్రంగి కొండలరావు(పొందూరు)మాట్లాడతారు. ఈ మేరకు ఆకాశవాణి అధికారులు ఆయనకు సమాచారం పంపారు. ఇప్పటికే ఆయన ప్రసంగాలను ఆకాశవాణి రికార్డింగ్ చేసింది.

## 100వ రోజుకు చేరిన బెంతు ఒరియాల రిలే నిరాహార దీక్షలు

**విశాలాంధ్ర - కవిటి :** తమ బిడ్డల ఉన్నత చదువులు, యువతీ, యువకుల ఉద్యోగాన్వేషణ కోసం తమకు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని బెంతు ఒరియాలు స్పష్టం చేశారు.అంతవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. బెంతు ఒరియాలు కవిటిలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 100వ రోజుకి చేరుకున్నాయి. శుక్రవారం వరకు గ్రామంలో 100వ రోజు సందర్భంగా బెంతు ఒరియాల రిలే నిరాహార దీక్షలో బెంతు ఒరియా నాయకులు పాల్గొని వారు మాట్లాడుతూ తమజాతికి గుర్తింపు లేకపోవడంతో విద్యార్థుల ఉన్నత చదువులు, నిరుద్యోగుల ఉపాధి గాల్లోపెట్టిన దీపంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో రజనీ కుమార్ దొళాయి, సుమన్ బిసాయి, శ్రీకాంత్ పురియా, బృందావన బిసాయి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎన్నికల ప్రచారం

**విశాలాంధ్ర - మందస :** ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం పార్లమెంటు టీడీపీ అభ్యర్థి, ఎం.పి కింజరాపు రామ్మోహనాయుడు, పలాస అసెంబ్లీ అభ్యర్థి శిరీషా బాలిగాం, మందసలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక పాలనను ప్రజలు నిరసించాలని, ప్రజావ్యతిరేక విధానాలు ఖండించాలని పిలుపునిచ్చారు. ప్రజలు టీడీపీని ఆనించి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బి.దుర్యోదన, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, బి.కర్రెయ్య, బి.గున్నయ్యలు పాల్గొన్నారు.

**టీడీపీలో పలువురు చేరిక :** చాపరాయి, రామరాయి, గెడ్డవీధి, కొండలోగాం గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు పలాస టీడీపీ అభ్యర్థి శిరీషా సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో లబ్బ రుద్రయ్య, దేబాసిస్ పండా, హరిక్రిష్ణ, సవర లఖియా, సవర రామక్రిష్ణ, సవర బాలక్రిష్ణ, పాల్గుణరావులు పాల్గొన్నారు.

## ఘనంగా జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**విశాలాంధ్ర - పలాస :** కాశీబుగ్గ సంత మైదానంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్‌రావ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పిలక కృష్ణారావు, అధ్యక్షులు తెప్ప పాపారావు, కార్యదర్శి నగిరి తారకరామారావు, కె.రవికుమార్, పూర్ణన అప్పల రాజు, దుర్యోదన, బోనెల ప్రవీణ్‌కుమార్, ప్రేమచంద్, శంకరరావు, బోనెల రమణారావు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాలరావులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

**విశాలాంధ్ర - ఎచ్చెర్ల :** మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ట్రిపుల్ ఐటి క్యాంపస్ లలో శుక్రవారం వేరువేరుగా ఘనంగా జరిగాయి వర్సిటీలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి వీసి ప్రొఫెసర్ కేఆర్ రజిని ట్రిబుల్ ఐటీ క్యాంపస్ లో డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు

## 'తాగునీటి సమస్యను పరిష్కరించండి'

**విశాలాంధ్ర - జలుమూరు :** మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో శ్రీముఖలింగం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. తమ గ్రామంలో తాగునీటి ప్రాజెక్టు మరమ్మతులకు గురైతే పదుల సంఖ్యలో గ్రామాలకు తాగునీరు అందడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీపీ స్పందిస్తూ జేఈఈ చైతన్యను వివరణ అడిగారు. మోటార్లు మరమ్మతులకు ఏర్పాట్లు చేస్తున్నామని చైతన్య తెలిపారు.

## అచ్చెన్నాయుడుకు పరామర్శించిన రాష్ట్ర కాపు కార్పోరేషన్ చైర్మన్

**విశాలాంధ్ర - కోటబొమ్మాళి :** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తల్లి, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు నాయినమ్మ కింజరాపు కళావతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అచ్చెన్నాయుడుకు శుక్రవారం నిమ్మాడ ఆయన స్వగృహంలో రాష్ట్ర తుర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా కళావతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే పలువురు నాయకులు అచ్చెన్నాయుడును పరామర్శించారు. ఈయనతో పాటు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, డీఎస్సీ కింజరాపు ప్రభాకర్‌లు ఉన్నారు.

## రాష్ట్ర మంత్రి, ధర్మానకు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు

**విశాలాంధ్ర - నరసన్నపేట :** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ధర్మాన ప్రసాదరావుకు గురువారం రాత్రి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు, పొట్నూరు చిన వీరభద్రస్వామి, సోదరులు మాటాడుతూ వచ్చే మే నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకూ నరసన్నపేట శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవరాగ్రహార పురోహితులు. మావుదూరి జగదీష్‌శర్మ, వార్డ్ మెంబర్, పొట్నూరు కృష్ణప్రసాద్, శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయం అర్చకులు, చామర్తి కృష్ణమాచార్యులు, జోస్యుల జగన్నాధశర్మ పాల్గొన్నారు.

## కొత్తూరులో ముగిసిన వైసీపీ ప్రచారం

**విశాలాంధ్ర - కొత్తూరు :** మండల కేంద్రం కొత్తూరు లో.వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతి. ఎంపీ అభ్యర్థి పెడాడ తిలక్‌ల తరుపున ఆమె కుమార్దు రెడ్డి ఓం శ్రీకృష్ణ గత ఐదు రోజులగా సాగిస్తున్న ఎన్నికల ప్రచారం ముగిసింది. సుమారు యెనిమిది వేల మంది ఓటర్లు న్న కొత్తూరు గ్రామం లో ఎమ్మెల్యే శాంతి కుమార్దు రెడ్డి ఓం శ్రీకృష్ణ వైసీపీ నాయకులుతో సాగించిన ఎన్నికల ప్రచారం లో అక్కడక్కడ కొందరు మహిళ.లు తమ వీధుల్లో సమస్యలును ప్రస్తావించారు. పథకాలు తమకు వర్తించ లేదన్న ఆవేదన వ్యక్తం చేశారు తప్పకుండా వీటి పరిష్కారానికి బాధ్యత తీసుకుంటామని వైసీపీ నాయుకులు సర్ది చెప్పారు మొత్తానికి కొత్తూరు లో వైసీపీ ఎన్నికల ప్రచారం కాస్త ప్రశాంతం.గా ముగిసింది అని చెప్పాలి తల్లి ఎమ్మెల్యే రెడ్డి శాంతి తరుపున ప్రచారం చేసిన రెడ్డి ఓం శ్రీకృష్ణ వెంట వైసీపీ మండల కమిటీ అధ్యక్షులు సారిపిల్లి ప్రసాద్ రావు ,పియే సి ఎస్ ఛైర్మెన్ చింతాడ సూర్య నారాయణ ,వైసీపీ జిల్లా కార్యదర్శి భూర్లే శ్రీను వాసరావు వైసీపీ నాయకులు గండి వలస ఆనంద్ రావు ఏర్లంకి ధర్మారావు ,జి.నాగేంద్ర, టి.కృష్ణ మోహన్ ఎల్.తిరుపతిరావు తదితరులున్నారు.

## అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలి : జిల్లా ఎస్పీ రాధిక

**విశాలాంధ్ర - మెళియాపుట్టి :** ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలోనున్న చెక్ పోస్ట్ లలో మద్యం, నగదు తదితర అక్రమంగా రవాణా కాకుండా అనుక్షణం అప్రమత్తత వ్యవహరించి విధులు నిర్వహించాలని జిల్లా పోలీస్ సూపరిండెంట్ జి. ఆర్. రాధిక అన్నారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలోనున్న మండలంలో గల వసుంధర, గోప్పిలి చెక్ పోస్ట్ లను శుక్రవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. సరిహద్దు ప్రాంతంలో నున్న చెక్ పోస్టదగ్గర జరగనున్న ఎన్నికల దృష్ట్యా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి తనిఖీలు చేయాలన్నారు. నగదు గంజాయ్ తదితర వాటిని రవాణా కాకుండా మరింత అప్రమత్తతో ప్రతి ఒక్కరు వ్యవహరించాలన్నారు. ఏటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ క్రమంలో ఎటువంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్శనలో జిల్లా పోలీస్ సూపరిండెంట్ జి. ఆర్. రాధిక తోపాటు టెక్కలి డివిజన్ డిఎస్పి బాలచంద్ర, పాతపట్నం సీఐ, స్థానిక ఎస్సై రాజేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టీడీపీ నాయకులు గొర్రెల రామశంకర్రావు మృతి

**విశాలాంధ్ర - ఆమదాలవలస :** మండలం ఆర్‌ఆర్ కాలనీకి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు గొర్రెల రామ శంకర్రావు (68) శుక్రవారం మృతి చెందారు. ఈయన ఇటీవల అనారోగ్యానికి గురయ్యా రు. వైద్య సేవలు పొందుతున్నప్పటికీ ఫలితం లేకపోయింది. నిర్వాసితుల తరపున సమస్యలపై పోరాటం చేశారు. ఆర్‌ఆర్ కాలనీలో కూడా గుర్తింపు పొందారు. ఈయన మరణ వార్త తెలుసుకున్న జిల్లా పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్ సంతాపం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు నూక రాజు ఆర్‌ఆర్ కాలనీ వెళ్లి రామశంకర్ దేహంపై తెలుగుదేశం జెండా కప్పి నివాళులర్పించారు. మృతుడు రామ శంకరకు భార్య జగదాంబ తో పాటు కుమారుడు కుమార్తె ఉన్నారు.